# ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థినుల స్పోర్ట్స్ మీట్

**తార్నాక, జనవరి 24 (ఆంధ్రజ్యోతి):** ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ 2025 ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాకలోని సరోజినినాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయంలో విద్యార్థినులకు స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. దీనికి ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.నిరంజన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. నగరంలోని పది కాలేజీల నుంచి 330 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నీసు, షాటుపుట్, లాంగ్‌జంప్, రన్నింగ్ పోటీలో విద్యార్థినులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫార్మసీ మహా విద్యాలయం చైర్మన్ ప్రభాశంకర్, కన్వీనర్ మంజిత్‌రెడ్డి, అనీల్ మిశ్రా, సుధీర్ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న నిరంజన్ తదితరులు

వార్త

25 Jan 2025 - Page 4

# తార్నాక సరోజినీనాయుడు వనితా ఫార్మసీ కాలేజ్‌లో అట్టహాసంగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్



బెలున్లను గాలిలోకి వదిలి ప్రోటీలను ప్రారంభిస్తున్న ఉపాధ్యక్షులు నిరంజన్ తదితరులు

**తార్నాక, జనవరి 24 ప్రభాతవార్త:** ఎగ్జిబీషన్ సొసైటీ ఆధ్వర్యంలో తార్నాకలోని సరోజినీనాయుడు వనితా ఫార్మసీ మహిళా విద్యాలయ కాలేజ్‌లో శుక్రవారం అట్టహాసంగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా క్రీడా పోటీలు నిర్వహించారు. 10 కళాశాల నుంచి సుమారు 330 మంది విద్యార్థినిలు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభకనబరిచారు. ఈ క్రీడా పోటీలను ఎగ్జిబీషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కసోజి నిరంజన్ ప్రారంభించగా సాయంత్రం గెలుపొందిన క్రీడాకారులకు సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహిళా విద్యాలయ గౌరవ చైర్మన్ డా. బి.ప్రభాశంకర్ బహుమతులను అందజేశారు. సందర్భంగా కసోజి నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థినులకు తమ కళాశాలల్లో విద్యార్థినులకు చదువుతో పాటు క్రమశిక్షణ, క్రీడల్లో రానించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈవాలిబాల్, ఖోఖో, కబడ్డి, టెన్నికాయిట్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, షాట్‌పుట్, లాంగ్ జంప్ వంటి పోటీలు నిర్వహించారు. చఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ బి.హన్మంత్ రావు, కన్వీనర్ మన్‌జిత్ రెడ్డి, సలహాదారులు అనిల్ స్వరూప్ మిశ్ర, జాయింట్ కన్వీనర్ బి. సుధీర్ చక్రవర్తి,బి.మల్లికార్జున్ రెడ్డి, కోషాదికారి సంధ్యదీపాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

తెలుగుప్రభ

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్



సికింద్రాబాద్, జనవరి 24 (తెలుగుప్రభ): నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో తార్నాకలోని సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహిళా కళాశాలలో శుక్రవారం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను అట్టహాసంగా నిర్వహించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, క్యారమ్స్, క్యారమ్స్ టెన్నిస్, షాట్‌పుట్, లాంగ్‌జంప్ వంటి పోటీల్లో పది కళాశాలల నుంచి సుమారు 330 మంది విద్యార్థినులు పాల్గొని ప్రతిభ చాటారు. ఈ పోటీలను ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కసోజి నిరంజన్ ప్రారంభించగా విజేతలకు కళాశాల గౌరవ చైర్మన్ డా.బి.ప్రభాశంకర్ బహుమతులను అందజేశారు. అనంతరం నిరంజన్ మాట్లాడుతూ.. తమ కళాశాలల్లో విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ బి.హన్మంత్‌రావు, కన్వీనర్ మనీత్‌రెడ్డి, సలహాదారులు అనిల్‌స్వరూప్, జాయింట్ కన్వీనర్ బి.సుధీర్ చక్రవర్తి. బి.మల్లికార్జున్‌రెడ్డి, కోశాధికారి సంధ్య తదితరులు పాల్గొన్నారు.